ప్రజల మాట ప్రగతి బాట

# మానకొండూర్ నియోజకవర్గం



మానకొండూర్ రూరల్: కొండపల్కలలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



శంకరపట్నం: చింతలపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి రసమయికి మద్దతుగా ప్రచారం చేస్తున్న సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- బీఆర్ఎస్ మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు పార్టీ శ్రేణుల విజ్ఞప్తి



గన్నేరువరం: పారువెల్లలో కరపత్రాలను పంచుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గన్నేరువరం, నవంబర్ 7: పదేండ్లలో తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గంప వెంకన్న కోరారు. మంగళవారం మండలంలోని పారువెల్ల గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఓటర్ల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు మోహన్ రెడ్డి, రేఖ, శారద, మహిళా అధ్యక్షురాలు నవీన, నాయకులు తిరుపతి రెడ్డి, చంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***మానకొండూర్ మండలంలో..***

మానకొండూర్ రూరల్, నవంబర్ 7: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని సదాశివపల్లి, మండలంలోని శ్రీనివాస్‌నగర్, గంగిపల్లి, ముంజంపల్లి, వన్నారం, వెల్ది, అన్నారం, వేగురుపల్లి, కొండపల్కల తదితర గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొండపల్కలలో సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని గ్రామాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకూ వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు బొంగొని రేణుక, నాయకులు దాసరి రాజ్ కుమార్, దాసరి శ్రీనివాస్, పెద్దపల్లి బ్రహ్మం, ఆకునూరి సురేశ్, గట్టు శంకరవ్వ, ధరపల్లి సంపత్, సంపత్, ఎరవేణి రవి, లంబు శ్రీనివాస్ రెడ్డి, యాట వెంకట రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

***శంకరపట్నంలో..***

శంకరపట్నం, నవంబర్ 7: మండలంలోని ఇప్పలపల్లి, ఆముదాలపల్లి, కల్వల, కన్నాపూర్, ధర్మారం, గొల్లపల్లి, మొలంగూర్, చింతలపల్లి, మెట్‌పల్లి, తాడికల్, కరీంపేట్, కేశవపట్నం గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మద్దతుగా పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ మాట్లాడుతూ, ఈ నెల 30న ప్రజలు తమ ఓటును 'కారు' గుర్తుకు వేసి డాక్టర్ రసమయి బాలకిషన్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పీ రమేశ్, సర్పంచుల ఫోరం మండల చైర్మన్ పల్లె సంజీవరెడ్డి, సర్పంచులు భద్రయ్య, కాటం వెంకటరమణారెడ్డి, చుక్కల రవి, ఎంపీటీసీ మొయిన్, ఏఎంసీ వైస్ చైర్మన్ వీరస్వామి, సింగిల్ విండో పీ చైర్మన్ సంజీవరెడ్డి, ఉప సర్పంచులు హన్మంతు, వెంకన్న, మాజీ ఎంపీటీసీ రామస్వామి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మేడుదుల ఐలయ్య, వెంకటేశ్వర్లు, నాయకులు, ఉమ్మెంతల సతీశ్‌రెడ్డి, గుర్రం శ్రీకాంత్, మోరె శ్రీనివాస్, వంగల కిషన్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



శంకరపట్నం: మొలంగూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- రసమయిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలి
- రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు
- వెంకట్రావుపల్లిలో రసమయికి మద్దతుగా ప్రచారం



వెంకట్రావుపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట, నవంబర్ 7: ప్రతిపక్ష నాయకులు చెబుతున్న మాయమాటలను నమ్మి మోసపోవద్దని, మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. రాష్టంలో రైతులకు సాగు నీరు, 24 గంటల విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. దేశంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలంటే మళ్లీ బీఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కారు గుర్తుకు ఓటేసి, కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఢ్ర చందన్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్ మంద సుశీల, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, ఉప సర్పంచులు సాదుల్, బాలగౌడ్, నాయకులు కూనబోయిన బాలరాజు, కేవీఎన్ రెడ్డి, ఉస్మాన్, భాస్కర్, రాములు, శ్రీనివాస్, అంజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో కుల సంఘాల నాయకుల చేరిక



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న వివిధ కులసంఘాల నాయకులు, సభ్యులు

మానకొండూర్, నవంబర్ 7: తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన వివిధ కులసంఘాల సభ్యులు, నాయకులు మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యాదవ, కురుమ కులసంఘాల నాయకులు, వార్డుసభ్యులు వన్నె గంగరాజు, గోస్కుల సునీల్, ఐలయ్య, శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, వేల్పుల కుమార్, శ్రీనివాస్, కుమార్‌యాదవ్, తిరుపతి, రాజయ్య, గోస్కుల ఐలయ్య, అంజయ్య, కాల్వ రాజయ్య, పొలగాని అనిల్, సందనవేణి నరేశ్, రాజు, కుమార్, ఆవుల సతీశ్, అనిల్‌తో పాటు 30 మందికి జీవీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, ఊటూర్ పీఏసీఎస్ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, సర్పంచులు మల్లం దీపాలక్ష్మణ్, రొడ్డ పృథ్వీరాజ్, సాయవేణి రాజు, నాయకులు వ్యాట సంపత్‌రెడ్డి, నెల్లి శంకర్, గాజుల ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి కల్వల ఉప సర్పంచ్



నల్లగొండలో కల్వల ఉప సర్పంచ్ గంగారాంను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

శంకరపట్నం, నవంబర్ 7: శంకరపట్నం మండలంలోని కల్వల గ్రామ ఉప సర్పంచ్ మగ్గం గంగారాం సొంత గూటికి చేరుకున్నారు. మంగళవారం ఆయన తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండలో ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గంగారాంతో పాటు మరో 30 మంది కల్వల గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గంగారాం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి తిరిగి సొంత గూటికి చేరడం చర్చనీయాంశంగా మారింది. అలాగే మొలంగూర్ గ్రామంలో మేడుదుల మల్లయ్య, పిట్టల కొమురయ్య సైతం కాంగ్రెస్ పార్టీ నుంచి తిరిగి బీఆర్ఎస్ సొంత గూటికి చేరగా జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకుడు గడ్డం నాగరాజు, వైస్ ఎంపీపీ పులికోట రమేశ్, సర్పంచులు దాసారపు భద్రయ్య, కోంఢ్ర రాజయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ వీరస్వామి, విండో చైర్మన్ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సతీశ్‌రెడ్డి, మేడుదుల ఐలయ్య, మోరె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపాలెంలో మెడికల్ క్యాంపు



గ్రామస్తులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 7: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో మంగళవారం క్యాన్సర్ డే సందర్భంగా వయోవృదుల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించారు. సుమారు 100 మంది వయోవృదులకు వైద్యులు ఉచితంగా బీపీ, షుగర్ టెస్ట్ చేసి మందులు అందజేశారు. క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా శాఖ చైర్మన్ పి.కేశవ రెడ్డి, సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, ట్రెజరర్ పి.శ్రీహరి రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. ఎంఎల్ఎన్ రెడ్డి, మొగిలిపాలెం మెడికల్ ఆఫీసర్ డా.పుల్లారావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నామినేషన్లు దాఖలు

మానకొండూర్ రూరల్, నవంబర్ 7: మానకొండూర్ శాసనసభ నియోజకవర్గానికి నాలుగో రోజు మంగళవారం నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కే లక్ష్మీకిరణ్ తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం ఐదు నామినేషన్లు వచ్చినట్లు చెప్పారు. నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని కోరారు.